క్లుప్తంగా

సీఎస్‌సీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



తీగలబంజిలో సీఎస్‌సీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్

కొణిజర్ల: మండలంలోని తీగలబంజరలో భూక్యా లవకుశ ఏర్పాటు చేసిన సీఎస్‌సీ సెంటర్‌ను వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తులకు నాణ్యమైన డిజిటల్ సేవలు అందించాలన్నారు. అనంతరం గ్రామంలో ఓ వివాహ వేడుకకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ షేక్ అఫ్జల్‌బీ, జెడ్పీటీసీ కవిత, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విజయభేరికి తరలిరండి..

సత్తుపల్లి: ఈ నెల 17న తుక్కుగూడలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరయే బహిరంగ సభలో ఐదు గ్యారెంటీ పథకాల హామీ పత్రాన్ని ప్రకటిస్తున్నామన్నారు. టీపీసీసీ ప్రచార కమిటీ కోచైర్మన్ శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని 289 బూత్‌ల నుంచి కార్యకర్తలను తరలిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నాగేశ్వరరావు, సత్యనారాయణరెడ్డి, ఐ.కృష్ణ, శ్రీనివాసరెడ్డి, విజయబాబు, రెహ్మాన్‌బాబా, ఏడుకొండలు, జగన్మోహన్‌రెడ్డి, రామారావు, యాకోబు, దేవప్రియుడు, పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థికి సన్మానం

మధిర: మడుపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పూర్వ విద్యార్థి ఏసుపోగు సందీప్‌ను సోమవారం ఉపాధ్యాయులు సన్మానించారు. మడుపల్లికి చెందిన ఆయన ఇటీవల వరంగల్‌లోని మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ఈ సందర్భంగా సందీప్‌ను సన్మానించగా, హెచ్‌ఎం పద్మావతి మాట్లాడారు. ఉపాధ్యాయులు నరసింహారావు, బూసా కోటేశ్వరరావు, ఎస్.రాంరెడ్డి, టి.జ్యోతిర్మయి, రాణి, చైతన్య, సీహెచ్.చిట్టిబాబు, ఎన్.సూర్యప్రకాష్‌రావు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు వాయిదా

కల్లూరు: ఈ నెల 12, 13 తేదీలలో జరుపతలపెట్టిన మండల స్థాయి పాఠశాలల క్రీడలు కురుస్తున్న వర్షాల కారణంగా వాయిదా వేసినట్లు పీఈటీ పసుపులేటి వీరరాఘవయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు రోజుల పాటు కురుస్తున్న వర్షాలకు క్రీడా మైదానం తడిసి పోయిందని, క్రీడలకు అనుకూలమైన వాతావరణం లేక పోవడం వల్ల వాయిదా వేయడం జరిగిందన్నారు. మరల తిరిగి ఎప్పుడు నిర్వహించేంది తర్వాత ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.

బీమా వారోత్సవాలు

మధిర: బీమా వారోత్సవాల్లో భాగంగా సోమవారం మధిర పట్టణంలో ఎల్ఐసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఐసీ మధిర బ్రాంచ్ మేనేజర్ ఆనందరావు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ జీవిత బీమా సంస్థలో చేరి బీమా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రశంసాపత్రం అందజేత

ఎర్రుపాలెం: మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వేమిగిరెడ్డి సుధాకర్‌రెడ్డి గత 11 సంవత్సరాలుగా పార్టీకి విశేషంగా సేవలందిస్తున్న తీరును అభినందిస్తూ పార్టీ జిల్లా కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ప్రశంసాపత్రాన్ని అందించారు. హైదరాబాద్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్వహించిన శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. శిక్షణ ముగించుకున్న సందర్భంగా అభినందించారు.

ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు సన్మానం

కారేపల్లి: రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రకు కారేపల్లిలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం సన్మానం చేశారు. ఖమ్మం నుంచి కారేపల్లి క్రాస్‌రోడ్డు మీదుగా.. ఇల్లందు, కొత్తగూడెం పట్టణాలకు వెళ్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కారేపల్లి క్రాస్‌రోడ్డు సెంటర్‌లో బీఆర్ఎస్ నాయకులు కలుసుకొని స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సంతగుడి (శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం) చైర్మన్ ఐలయ్య యాదవ్, జామే మసీద్ కమిటీ అధ్యక్షులు మున్నీరుద్దీన్, రాములు, నారాయణ, మల్లిక్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొణిజర్ల: కొణిజర్ల, చింతకాని మండలాల్లో 33 కేవీ కొణిజర్ల లైన్‌లో చెట్ల కొమ్మలు తొలగించే పనులు నిర్వహిస్తున్నారు. దీంతో మంగళవారం కొణిజర్ల, పెద్దగోపతి, చింతకాని మండలం కొదుమూరు, చింతకాని సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పెద్దగోపతి సబ్ స్టేషన్ ఏఈ సురేష్ తెలిపారు.

ఓపెన్ స్కూల్.. ఓ వరం

- రెగ్యులర్ కోర్సులతో సమానంగా గుర్తింపు
- పది, ఇంటర్ విద్యాభ్యాసం
- చిరుఉద్యోగులకు వరంలా అధ్యయనకేంద్రాలు
- సెలవు దినాల్లోనే తరగతులు



మహిళలకు అవగాహన కల్పిస్తున్న జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు (ఫైల్)

ముదిగొండ: చదవడం, రాయడం తెలిసి 14 సంవత్సరాలు నిండిన వారందరికీ దూరవిద్యా విధానంలో ప్రవేశాలు కల్పిస్తున్నారు. విద్య ద్వారా ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగోన్నతులు, ఉన్నత చదువులు అవసరమైనవారికి ఓపెన్ స్కూల్ విద్య ఓ వరంగా మారింది. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నతంగా చదివించుకోవాలనే తపనతో ప్రైవేట్ స్కూళ్లల్లో రూ.లక్షల ఫీజులు చెల్లిస్తూ చదివిస్తున్నారు. అయినా సరైన ఉత్తీర్ణత రాకపోయిడం, ఫెయిల్‌కావడం, ఆర్థిక ఇబ్బందులతో మధ్యలో మానేయడం జరుగుతుంది. కావున వారందరికీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓపెన్ స్కూల్ ఓ అవకాశం లాంటిది. ఈ విధానంలో చదువుకునేందుకు ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో అధ్యయన కేంద్రాలు నిర్వహిస్తున్నారు.

మండలంలోని చిరుమర్రి జెడ్పీ పాఠశాలలో..

మండలంలో చిరుమర్రి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ టెన్త్, ఇంటర్ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. మహిళలు, యువకులు, ఉద్యోగోన్నతి పొందేవారు, ఈ ఓపెన్ స్కూల్‌కి ఎక్కువ మంది వస్తున్నారు. చదువుపై ఆసక్తి, పరిజ్ఞానం, ఒక ధృడ సంకల్పం, ఉన్నత లక్ష్యం ఉన్న ప్రతీ ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఇదే మంచి అవకాశం. మీ సమీపంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ, డీఈఓ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లను సంప్రదించవచ్చు.

ప్రవేశాలు పొందాలంటే..

ఓపెన్‌స్కూల్ విద్యలో పదో తరగతిలో ప్రవేశం పొందాలంటే 14 సంవత్సరాలు, ఇంటర్‌లో ప్రవేశం పొందేందుకు 15 సంవత్సరాలు నిండి ఉండాలి. ప్రవేశాలకు గరిష్ట పరిమితి లేదు. ఇంటర్‌లో చేరేందుకు పది ఉత్తీర్ణులై ఉండాలి. దరఖాస్తుతో పాటు వయస్సు ధృవీకరణ పత్రం అందజేయాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగుల కేటగిరీలకు చెందిన అభ్యాసకులు ఆయా కేటగిరీలకు సంబంధించిన ధృవపత్రాలను జత చేయాలి. ప్రతీ సంవత్సరం మే, జూన్‌లో పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తుంటారు. మీసేవా కేంద్రాల్లో పరీక్ష ఫీజు చెల్లించి పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఓపెన్ విద్యద్వారా ఇచ్చే సర్టిఫికెట్లు రెగ్యులర్‌గా ఉత్తీర్ణులైన వారికి ఇచ్చే వాటితో సమానం.

బోధన తీరు..

ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్‌లో మొత్తం ఐదు సబ్జెక్టులు ఎంపిక చేసుకోవాలి. అధ్యయన కేంద్రాల్లో అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను అందిస్తారు. వారికి ప్రతీ ఆదివారం, రెండో శనివారాలు తరగతులు నిర్వహిస్తారు. సులభ పద్ధతిలో ఇచ్చిన పుస్తకాలను ఇంటి వద్దే చదువుకొని రావాలి. సందేహాలను నివృతి చేసుకునేందుకు తరగతులు నిర్వహిస్తారు. అభ్యాసకులు సందేహాలు తీరుస్తారు. అభ్యాసకులు తప్పనిసరిగా 24 తరగతులకు హాజరుకావాలి.

ఓపెన్‌లోనే టెన్త్, ఇంటర్ పూర్తి చేశాను..



ఓపెన్ స్కూల్‌లో నేను టెన్త్, ఇంటర్ పూర్తి చేశాను. ఆ సమయంలో అధ్యాపకులు ఐదు సబ్జెక్టులు సులభ పద్ధతిలో బోధించేవారు. ఇప్పుడు ఐకేపీలో వీఓఏ అధ్యక్షురాలిగా ఉండడానికి కారణం ఇంటర్ పూర్తి చేయడం వలనే. ప్రస్తుతం ఓపెన్ డిగ్రీకి చదువుతున్నాను.

– కొల్లోజు కవిత, ముదిగొండ

సెలవుల్లో తరగతులు..



సెలవు దినాల్లో, ఆదివారాలల్లో ఓపెన్ క్లాస్‌లు జరుపుతున్నాం. మంచి స్పందన ఉంది. ఐదు సబ్జెక్టులు కావడంతో చదవడం, రాయడం వివరిస్తున్నాం. అభ్యాసకులు కూడా శ్రద్ధగా చదువుతున్నారు. చదువు మధ్యలో మానేసిన వారికి ఇది చాలా బాగా ఉపయోగపడుతుంది.

– ఎస్‌ఏ నాసర్, చిరుమర్రి ప్రధానోపాధ్యాయుడు

మంచి స్పందన ఉంది..



ఓపెన్ స్కూల్ ద్వారా చదివి ఎందరో మంచి ఉద్యోగాలు పొందారు. ఓపెన్ స్కూల్‌లో ఇచ్చిన సర్టిఫికెట్లకు ప్రభుత్వ గుర్తింపుతో ఉన్నత చదువులు చదువుకోవచ్చు. 14సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ చదువుకోవడానికి అర్హులే.

– మద్దినేని పాపారావు, ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్, ఖమ్మం

తెలంగాణ అభివృద్ధే కేసీఆర్ ధ్యేయం



సిరిపురంలో ప్రచారం నిర్వహిస్తున్న మదన్‌లాల్

వైరారూరల్: తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని పాలిస్తూ గడగడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ అన్నారు. మండలంలోని కనకగిరి సిరిపురం గ్రామంలో సోమవారం పర్యటించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక నిర్వహించి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ గత పదేళ్లలో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, దళితబంధు, రైతుబంధు, రైతు రుణమాఫీ వంటి పథకాల అమలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శవంతంగా తీర్చిదిద్దారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మదన్‌లాల్ సమక్షంలో పలు పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరారు. అంతకుముందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌కు స్టేజీపినపాక నుంచి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ, సాంస్కృతిక నృత్యాలతో సిరిపురం గ్రామస్తులు, అభిమానులు స్వాగతం పలికారు. బాణాల వెంకటేశ్వరరావు, రవి, బాబు, కృష్ణార్జున్‌రావు, ప్రసాద్, విశ్వేశ్వరరావు, ప్రసాద్, శ్రీధర్, కృష్ణామూర్తి, సురేష్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన చర్చి ప్రారంభం

పెనుబల్లి: మండలంలోని బయ్యన్నగూడెంలో సీఎస్ఐ సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన చర్చిని సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ యేసు చూపిన మార్గంలో నడవాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోహన్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రావు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఫెలోషిప్ సభ్యులకు గుర్తింపు కార్డులు

ముదిగొండ: ముదిగొండలోని దైవజనులు రాంబాబు మందిరంలో ఖమ్మం జిల్లా ఐక్యవేదిక సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశంలో ఫెలోషిప్ సభ్యులందరికీ ప్రార్థన వాక్య పరిచర్య సహవాసపు ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులు అందించారు. సమావేశంలో పాస్టర్ డి.జే సామ్యేల్, పుష్పరాజ్, వి.ఎజ్రా తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్ట్

కారేపల్లి: చలో హైదరాబాద్‌లో భాగంగా.. ఆశా కార్యకర్తలను కారేపల్లి పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాకార్యకర్తల సమస్యలపై జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరేందుకు సిద్ధమైన ఆశా కార్యకర్తలను పోలీసులు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో అదుపులోకి తీసుకొని వాహనాల్లో పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నరేందర్, ఆశా కార్యకర్తల మండల అధ్యక్ష,కార్యకర్తలు వాంకుడోత్ కమల, జంగ కల్యాణి, భూక్యా సుజాత, సరస్వతి, ఆదెర్ల దేవకరుణ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మధిర: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మధిర మండల పాఠశాల విద్య నోడల్ అధికారి డాక్టర్ ప్రభు దయాళ్ అన్నారు. సోమవారం ఆయన మధిర పట్టణంలోని సీపీఎస్ పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలకు నూతన వస్త్రాలు అందించారు.

రెండో విడత గొర్రెల పంపిణీ

ముదిగొండ: మండలంలోని పెద్దమండవలో పశుసంవర్థకశాఖ ఆధ్వర్యంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం సోమవారం చేపట్టారు. పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ రామారావు ప్రారంభించారు. గ్రామంలో ఆరుగురు లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంగళరావు, ఉపసర్పంచ్ నరసింహారావు, మండల పశువైద్యాధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

భగీరథ నీళ్లేవి..?


బోనకల్: మండలంలోని గోవిందాపురం(ఎల్)గ్రామంలో మిషన్ భగీరథ మంచి నీళ్ల రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి కొరత ఏర్పడడంతో సర్పంచ్ ఉమ్మినేని బాబు ట్యాంకర్ ద్వారా ప్రజలకు తాగునీటిని అందించారు. మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ పగలడంతో నీటి సరఫరాను నిలిపివేశారు. వెంటనే భగీరథ పైప్‌లైన్ మరమ్మతు పనులు చేపట్టి తాగునీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్థిక సాయం

వైరారూరల్: మండలంలోని కేజీసిరిపురం పంచాయతీలో పంపు ఆపరేటర్‌గా పని చేస్తున్న పంచాయతీ కార్మికుడు పగిడిపల్లి వెంకటేశ్వర్లు గత కొన్ని రోజుల క్రితం మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న సిరిపురం జెడ్పీహెచ్‌ఎస్ 1995–96 పూర్వ విద్యార్థులు సేకరించిన రూ.75 వేలను మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి అందించారు.

అటవీ అమరవీరుల దినోత్సవం

అటవీ అమరవీరుల దినోత్సవ వేడుకలను అన్ని మండలాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీశాఖ సిబ్బంది ర్యాలీ నిర్వహించి, అటవీ ఉద్యోగులకు శ్రద్ధాంజలి ఘటించారు. కాసేపు మౌనం పాటించారు. పలువురు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. – సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిటౌన్: అర్బన్‌పార్కు వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న అటవీశాఖ ఉద్యోగులు

సమ్మెలో పాల్గొనడం లేదు



వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

మధిర: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన సమ్మెలో తాము పాల్గొనడం లేదంటూ.. సోమవారం మధిర ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సీడీపీఓ శారదాశాంతిని కలిసి పలువురు అంగన్‌వాడీ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధిర ప్రాజెక్టు అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (బీఆర్‌టీయూ) బాధ్యులు హరిబండి ఉష, విజయలక్ష్మి మాట్లాడుతూ తాము సమ్మెలో పాల్గొనడం లేదని తెలిపారు. తమ సమస్యలు ప్రభుత్వమే పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో లత, కృష్ణవేణి, పద్మ, స్వరాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

టికెట్ అడిగే అర్హత నాకే ఉంది..

– పీసీసీ మాజీ కార్యదర్శి 'వక్కలగడ'



సోమచంద్రశేఖర్

సత్తుపల్లి: మాదిగల వర్గీకరణపై ఉద్యమించిన చరిత్ర కలిగిన కుటుంబం నుంచి వచ్చిన తనకు మాత్రమే మాదిగల కోసం టికెట్ అడిగే అర్హత ఉందని పీసీసీ మాజీ కార్యదర్శి వక్కలగడ సోమచంద్రశేఖర్ తెలిపారు. సత్తుపల్లిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో మాదిగలకు ప్రాతినిధ్యం లేకుండా పోయిందని చెప్పారు. సత్తుపల్లి, మధిర నియోజకవర్గాలు ఎస్సీకి రిజర్వ్ అయినా మాదిగలకు కేటాయించని విషయాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, కొప్పుల రాజు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గత ఇరవై ఏళ్లుగా ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ బలోపేతానికి పనిచేసిన తాను సత్తుపల్లి అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. మధిరలో భట్టి విక్రమార్కకు అవకాశం ఇచ్చినందున సత్తుపల్లిలో మాదిగ అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.

మాదిగలకు టికెట్ ఇవ్వకపోతే ఓడిస్తాం..

సత్తుపల్లి: సత్తుపల్లి అసెంబ్లీ టికెట్ మాదిగలకు కేటాయించకపోతే జిల్లాలోని కాంగ్రెస్ అభ్యర్థులందరినీ ఓడిస్తామని ఎంఎస్ఎఫ్ నాయకులు యంగల సురేష్, నల్లగట్ల జమలయ్య, ముల్లంగి రమేష్ వెల్లడించారు. సత్తుపల్లిలో సోమవారం వారు మాట్లాడుతూ.. జిల్లాలోనే సత్తుపల్లిలో మాదిగలు ఎక్కువగా ఉన్నారని.. కావున ఈసారి సత్తుపల్లి టికెట్ మాదిగలకు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఎక్కిరాల ప్రభాకర్, ఐనపనూరి ఉదయ్, కాంతారావు, తిరుపతిరావు, వెంకటేశ్వరరావు, మురళి, రాంబాబు, శేషగిరిరావు, వెంకటరమణ, రాజు, రత్నాకర్, వంశీ, లక్ష్మణ్, సురేష్, రవి పాల్గొన్నారు.

సమస్యల సాధనకై పోరాడుదాం

- సమ్మెబాటలో అంగన్‌వాడీలు, ఆయాలు
- మూతబడిన కేంద్రాలు



సత్తుపల్లిటౌన్: అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు



కల్లూరు: ర్యాలీలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు

కల్లూరు: సమస్యల సాధన కై అందరం ఐక్యంగా పోరాడుదామని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్ర యూనియన్ జేఏసీ పిలుపులో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభించారు. సమస్యల పరిష్కారం కోరుతూ కల్లూరులో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె బాట పట్టారు. అదే విధంగా సత్తుపల్లి, వేంసూరు మండలకు చెందిన అంగన్‌వాడీ టీచర్, హెల్పర్స్ అసోసియేషన్, సీఐటీయూ, ఏఐటీయూసీ, జేఏసీల ఆధ్వర్యంలో సత్తుపల్లిలో భారీ ప్రదర్శన నిర్వహించి అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు వేయటంతో మూతపడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్ల, హెల్పర్ల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగాలను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పెన్షన్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు, వేతనంలో సగం పెన్షన్‌గా చెల్లించాలన్నారు. ఇటీవల మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతీ రాథోడ్ అంగన్‌వాడీ టీచర్ల సమస్యలపై సానుకూలంగా స్పందించిన నేటి వరకు ఎలాంటి పరిష్కారం లభించలేదన్నారు. తప్పని పరిస్థితిలో సమ్మె చేయాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చలమల విఠల్, రైతు సంఘం జిల్లా కమిటి సభ్యుడు శీలం సత్యనారాయణరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నాగమణి, వాణిశ్రీ, జ్యోతి, శ్రీదేవి, ప్రేమాభాయ్, జహేదా భేగం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యుడు సర్వేశ్వరరావు, ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు వి.సుశీల, పి.ఉదయశ్రీ, ఎస్.జీవమ్మ, షకీనా, నాగేంద్ర, విజయలక్ష్మి, రామేశ్వరి, పుష్ప, శాంతకుమారి, లక్ష్మి, బూసమ్మ, పద్మ, జె.లలిత, కళావతి, రాజ్యలక్ష్మి, హైమావతి, రత్నకుమారి పాల్గొన్నారు.

అర్హులకు 'గృహలక్ష్మి' అందించాలి



తల్లాడ: తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు

కొణిజర్ల/తల్లాడ/పెనుబల్లి: గృహలక్ష్మి పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో సోమవారం కొణిజర్ల, తల్లాడ తహసీల్దార్లు యర్రయ్య, రవికుమార్‌లతో పాటుగా పెనుబల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో, తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాలు అందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడాతూ.. ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి అందించే రూ.3 లక్షలు చాలవని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో ఐదు లక్షల చొప్పున రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తొమిదేళ్ల కాలంలో ఇంటి నిర్మాణానికి వందల సంఖ్యలో దరఖాస్తు చేసుకుంటే.. పదుల సంఖ్యలో గృహాలు మంజూరు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇంత వరకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ఎన్నికల కోసమే గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలల్లో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు ఎస్.కె.లాల్‌మియా, మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, డి.శ్రీనువాసరావు, డి.రమణ, రాంబాబు, నాగేశ్వరరావు, శ్రీను, పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి కె.అర్జునరావు, మండల కార్యదర్శి పాశం అప్పారావు, తడికమళ్ల సీతారాములు, గోగుల సోములు, రాపోలు కృష్ణ, రమేష్, వెంకటి, మండల నాయకులు వెంకటేశ్వరరావు, వెంకటనర్సయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం



కారేపల్లి: తహసీల్దార్ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఎర్రుపాలెం/కారేపల్లి/కల్లూరు: అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, మాదాల వెంకటేశ్వరరావు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా వీరభద్రం నాయక్‌లు అన్నారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో పెరుగుతున్న ధరలకు నిరసనగా ఎర్రుపాలెం, కారేపల్లి మండలాల్లోని తహసీల్ వద్ద, కల్లూరు మండలంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ర్యాలీ నిర్వహించి.. ఆందోళన చేపట్టారు. అనంతరం ఎర్రుపాలెంలో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ అభిరామ్‌కు, కారేపల్లి తహసీల్దార్ వంకాయల సురేష్ కుమార్‌కు వినతిప్రతాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధిక ధరలు, నిరుద్యోగం, ఉపాధి కుదింపులకు వ్యతిరేఖంగా నిరసన వ్యక్తం చేశారు. దేశంలో రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు అదుపులేకుండా పోయాయని, కోట్ల మంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారని, ప్రజలపై పన్నుల భారం పెంచి మరింత దారిద్ర్యంలోకి నెడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రజలకు కొనుగోలు శక్తి దెబ్బతినే విధంగా ఉపాధి ఆదాయం తగ్గిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా పేదలపైనే భారాలు మోపి పేద ప్రజానికం జీవితాలను దుర్భరం చేస్తున్నాయని వాపోయారు. ఈ కార్యక్రమంలో సగుర్తి సంజీవరావు, గామాసు జోగయ్య, ఆంగోతు వెంకటేశ్వర్లు, గొల్లపూడి కోటేశ్వరరావు, షేక్ నాగుల్ మీరా, నాగులవంచ వెంకటరామయ్య, చిత్తూరు కిషోర్, గురవయ్య, కాంతారావు, భోగేశ్వరావు, పుల్లారావు, మహేష్, దూదిగం బసవయ్య, సీపీఎం నాయకులు నాగేశ్వరరావు, నరేందర్, తలారి దేవప్రకాశ్, పాసిన్ని నాగేశ్వరరావు, వజ్జా రమారావు, కమల, కల్యాణి, ఐద్వా మండల కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి, గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం కార్యదర్శి బట్టు నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు దోమతోట్టి పుల్లయ్య, పార్టీ సభ్యులు నాయుడు చంద్రరావు, రేసు నాగేశ్వరరావు, ముంత మల్లయ్య పాల్గొన్నారు.


రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



నివాళులర్పిస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వైరారూరల్: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోచైర్మన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సిరిపురం, లింగన్నపేట, గొండ్లపాలెం, గరికపాడు గ్రామాల్లో మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్‌తో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీతో పాటు రూ.4 వేల ఫించన్లు, రూ.500లకు గ్యాస్ సిలిండర్లు, ఇందిరమ్మ పథకం కింద ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలతో పాటు నిరుద్యోగ భృతి పథకాలను ఏకకాలంలో అమలు చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం వైరాలో మృతిచెందిన మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ సోదరుడి కుమారుడు పార్థికదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, బానోత్ విజయబాయి, మాలోత్ రాందాస్ నాయక్, గుమ్మా రోశయ్య, మట్టూరి వెంకటేశ్వరరావు, శీలం సురేందర్‌రెడ్డి, పణితి సైదులు, సాగినేని నాగు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపాలి



మధిర: నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మధిర/సత్తుపల్లిరూరల్: పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ, మ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ గొల్లమండల ముత్తారావు కోరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రమైన మధిర తహసీల్ వద్ద సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అదే విధంగా సత్తుపల్లిలోని తహసీల్ ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలంటే ప్రధాన రాజకీయ పార్టీలు మౌనం వీడాలని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కనకపుడి శ్రీను మాదిగ, రాయబారపు దాస్ మాదిగ, రాజేష్ మాదిగ, వేల్పుల పవన్ కళ్యాణ్, మంగయ్య, ఆశీర్వాదం, తోటపల్లి ప్రవీణ్ కుమార్, గోళ్లమూడి శ్రీనివాసరావు, లక్ష్మణ్, అర్జున్‌రావు, అశోక్, రాఘవ, సుగుణమ్మ, మాధవి పాల్గొన్నారు.